



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయుజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 146 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 21 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్







# హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు

హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి
-మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం - మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం -ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్ - అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

**హైదరాబాద్,ఆగస్ట్20(సమయజ్యోతి):**

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ-నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు.



## ఢిల్లీలో అనూహ్య ఘటన


-సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
-సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
-దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(సమయజ్యోతి):**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు



02

## తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన

**న్యూఢిల్లీ,ఆగష్టు20(సమయజ్యోతి):**

తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు-జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.

02



## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూకట్టారు
-కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
-ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
-కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
-మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్


2 లో

**హైదరాబాద్,ఆగష్టు20(సమయజ్యోతి):**

పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు
విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

**న్యూఢిల్లీ,ఆగస్ట్20(సమయజ్యోతి):**

జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు.



## ఆన్‌లైన్ గేమ్‌లకు చెక్

లోక్‌సభలో బిల్లు
ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి

**న్యూఢిల్లీ,ఆగష్టు20(సమయజ్యోతి):**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ-, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ,



## మంత్రుల తొలగింపు బిల్లుపై రాహుల్ గాంధీ స్పందన

- అరెస్ట్ అయిన మంత్రులను తొలగించే బిల్లుపై తీవ్ర వివాదం
- దేశాన్ని మధ్యయుగంలోకి తీసుకెళ్తోందన్న రాహుల్ గాంధీ
- ఇది రాజకీయ కక్ష సాధింపులకు దారితీస్తుందని ఆందోళన
- పారదర్శకత కోసమేనని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- ప్రస్తుతం పార్లమెంటులో బిల్లుపై కొనసాగుతున్న చర్చలు
- ప్రజాస్వామ్య విలువలకు ఇది గొడ్డలిపెట్టు అన్న ప్రతిపక్షాలు

క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ అయిన మంత్రులను వెంటనే పదవి నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న బిల్లు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి నెట్టివేస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

02

మొదటిపేజీ తరువాయి

# హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు

హైదరాబాద్,ఆగస్ట్20(సమయజ్యోతి):






రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు– పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ– నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు– ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు– పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపం చానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపు కుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయి లో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ– పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవు తుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ–ని గోల్డెన్ సిటీ– చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు–న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె–బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు– చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే–టె–డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

హైదరాబాద్,ఆగష్టు20(సమయజ్యోతి):

పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

మొదటిపేజీ తరువాయి

### మంత్రుల తొలగింపు బిల్లుపై

# రాహుల్ గాంధీ స్పందన

ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపులకు అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు.బుధవారం నాడు ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, “అరెస్ట్ అయినంత మాత్రాన నేరం రుజువైనట్లు కాదు. కానీ ఈ బిల్లు ద్వారా ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు పాల్పడే ప్రమాదం ఉంది. ఇది న్యాయవ్యవస్థ స్వేచ్ఛను హరించడమే. అధికారం న్యాయాన్ని శాసించే పరిస్థితులు తలెత్తుతాయి” అని హెచ్చరించారు.అయితే, ఈ విమర్శలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటూ, అరెస్ట్ అయిన వ్యక్తి మంత్రి పదవిలో కొనసాగడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది.రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ గొంతు నొక్కేందుకే కేంద్రం ఇలాంటి చట్టాలు చేస్తోందని ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం పార్లమెంటులో ఈ బిల్లుపై చర్చ జరుగుతుండగా, రాబోయే రోజుల్లో దీని భవితవ్యం తేలనుంది. ఈ బిల్లు చట్టంగా మారితే, దేశ రాజకీయాల్లో మంత్రుల అధికారాలు, బాధ్యతలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

## రాజ్‌కోట్‌కుచెందిన వ్యక్తిగా గుర్తింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్20(సమయజ్యోతి):

దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జీ భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు– వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు– సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు– తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు.

మొదటిపేజీ తరువాయి

### తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి

# పదవీగండం

ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు.ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు– జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

# ఢిల్లీలో అనూహ్య ఘటన

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,ఆగస్ట్20(సమయజ్యోతి):

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు– బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు– లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి

# ఆన్‌లైన్ గేమ్‌లకు చెక్

## లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి

పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ – స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటు–కు మార్గం సుగమం అవుతుంది. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోంది. తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం – బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ– ఏర్పాటు–కు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్షలు, రూ. కోట్లాది జరిమాన విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటు–పడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

# లోక్‌సభలో కీలక బిల్లులు

## స్వాగతించిన కాంగ్రెస్ ఎంపి థరూర్

న్యూఢిల్లీ,ఆగష్టు20(సమయజ్యోతి):

కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి స్వంత పార్టీకి ఝలక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు వ్యతిరేకిస్తున్నా శశిథరూర్ మాత్రం బీజేపీ సర్కారు కొత్తగా తెచ్చిన బిల్లును స్వాగతించారు. మంచి బిల్లు అంటూ కితాబిచ్చారు. లోక్‌సభలో మోదీ సర్కారు కొత్తగా మూడు బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు– కస్టడీలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా, ముఖ్యమంత్రులనైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. ఈ బిల్లుని విపక్ష పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఈ బిల్లును క్రూరమైందిగా అభివర్ణించారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ప్రియాంక వ్యతిరేకిస్తే, అదే పార్టీకి చెందిన శశిథరూర్ మాత్రం ఇది మంచి బిల్లు అంటూ స్వాగతించారు.

# కుట్టు మిషన్లు పంపిణీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో ఇద్దరు పేద మహిళలకు ఆర్మూర్ రూరల్ సిఐ శ్రీధర్ రెడ్డి బుధవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లను అందజేశారు. జిల్లా లయన్స్ క్లబ్ చైర్మన్ చాకు లింగం, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి, బాల్కొండ ఎస్సై శైలేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఐ శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను ఇలాగే కొనసాగించాలని కోరారు.



# లయన్స్ భవనంలో అన్నదానం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో బుధవారం అన్నదానం జరిగింది. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం మనుమడు పుట్టినరోజు సందర్భంగా కార్మికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పైప్ కంపెనీ, బీడీ కంపెనీల కార్మికులు అన్నదానంలో పాల్గొన్నారు. బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం నాగపూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇంజనీర్ మహేష్ రైతులకు పలు భద్రత సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ నరసయ్య , లైన్మెన్లు నవీన్, లక్ష్మణ్, గంగాధర్ , ఏఎల్ఎంలు యాదగిరి,గణపతి రైతులు పాల్గొన్నారు.



## శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, ఆగస్టు 20.




శిశువులకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారం అని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వలన శిశువుల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా సమృద్ధిగా పోషకాహారం అందుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, రక్తహీనత, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందే అవకాశం ఉందని వైద్యులు సూచించారని మంత్రి తెలిపారు.ప్రతి శిశువుకూ తల్లిపాలు అందించాల్సిన అవసరాన్ని వైద్యశాఖ అధికారులు ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆర్డీవో రత్న కళ్యాణి, డీఎమ్ అండ్ హెచ్ఓ డా. రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి.గితే

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే బుధవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసారు. కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని, పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖా రూపొందించిన %ష్ట్రజూం://జూశీశ్రీఱ౬వజూశీత్మీశ్రీ.ంజూ శీశ్రీఱ౬వ. స్త్రశీఙ.ఱఅ%/ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని, గణేష్ చవితి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, డి.జే యాజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు. వర్షాల దృష్ట్యా ప్రజలకు




ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని, ప్రజలు కూడా వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అంతకు ముందు గంబీరావుపేట, లింగన్నపేట గ్రామాల మధ్య వరద ప్రవాహం ఎక్కువ ఉండి రాకపోకలకు ఇబ్బంది తలెత్తగా స్థానిక ఎస్.ఐ రమాకాంత్ తో కలసి పరిశీలించి, అటు వైపు ఎవరు పోకుండా ఇరువైపులా బారికేడ్లు, సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని, అవసరం మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ వెంట ఎస్.ఐ గణేష్, సిబ్బంది ఉన్నారు.

# పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దేశాయిపల్లి గ్రామం ప్రగతిభవన్ లో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ బుధవారం పంపిణీ చేశారు. ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగులో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు. నేడు 17 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 2 చొప్పున 34 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు. సబ్సిడీతో



పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా రోజూ 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని, వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని, లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్యాధికారి అంజి రెడ్డి, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరగాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 20.



నిర్మల్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల పై పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణ పై హిందూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలు జరగాలని సూచించారు. ప్రతిష్ఠాపనలు, నిమజ్జనం సహా అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో ముగియాలని తెలిపారు. జిల్లా, డివిజన్ స్థాయిలో అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిమజ్జనం జరిగే రూట్లలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, రహదారులు సక్రమంగా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల క్రేన్‌లను సిద్ధం చేయాలని సూచించారు. నిర్మల్, బైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరావు పటేల్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# పేదలపక్షపాతి... జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏక గ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందు కంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధాన మంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్య నాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్ ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది. ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అను కూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యానాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మా నియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయ వాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూని వర్సిటీకి న్యాయ సలహా దారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయ మూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చి లో గోవా తొలి లోకా యుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొన సాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర వాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళా శాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మి షన్‌లు నిరాక రించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగ దన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయ మూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అను మతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించి పోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడు తోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు.

# పరిశుభ్రంగా వుండే చేతులు -ఆరోగ్యానికి సంకేతాలు.



అసలే వర్షాకాలం రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.వానికి తోడు జబ్బులు కూడా ప్రజలను వెంటాడుతూ వున్నాయి.చేతుల ద్వారా అనేక జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది ఒక మంచి అలవాటు. చేతులకు మొదట సబ్బు రాసుకుని. బాగా రుద్ది తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి ఎందుకంటే మన చేతిలో మన కంటికి కనిపించని సూక్ష్మ క్రిములు ఉంటాయి. చేతుల పరిశుభ్రత యొక్క ముఖ్య ఉద్దేశ్యం చేతుల మీద ఉన్న మట్టి, సూక్ష్మజీవులు మరియు బాక్టీరియాలను తొల గించడం.వానా కాలంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలి.చేతులను శుభ్రం చేసుకోవటం అంటే మనకు మనం వ్యాధి నిరోధక టీకాలను ఇచ్చుకుంటున్నట్లే. చేతుల ద్వారానే వ్యాధి కారక సూక్ష్మక్రిములు శరీరంలోనికి ప్రవేశిస్తాయి అనేది సత్యం. కనుక చేతులను ఎప్పటి కప్పుడు శుభ్రం చేసుకోవాలి. ఉదయం నుండి సాయంత్రం వరకు మన దినచర్యలో చాలా పనులు చేతుల ద్వారానే చేస్తుంటాము. అన్నం తినడం, ముక్కు చీదడం, పేడ తీయడం, పాలు పితకడం, పొలం పనులు చేయడం, మల విసర్జన తర్వాత కడుక్కోవడం ఇలా ఇంకా ఎన్నో పనులు చేస్తాం. ఇన్ని పనులు చేసేటప్పుడు ఆ పనికి సంబంధించిన మలినాలన్నీ చేతికి అంటుకుంటాయి. చేతులను నీటితో శుభ్రం చేసుకోకుండా నీళ్ళు త్రాగడానికో, తినడానికో వాడితే చేతికి అంటిన క్రిములన్నీ మన శరీరంలోనికి ప్రవేశిస్తాయి.అలాగే మల విసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోని వారు కూడా ఉన్నారు. కేవలం నీటితోనే చేతులను శుభ్రం చేస్తే సరిపోదు. మల విసర్జన తరువాత ఒక వేళ మనం సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోకపోతే ఆ క్రిములు మన శరీరంలోకి వ్యాపించి వ్యాధులను కలుగచేస్తాయి.చర్మం అనేది శరీరానికి ఒక అడ్డుగోడగా ఉంటూ క్రిములను శరీరంలోనికి రానివ్వకుండా అడ్డు కుంటుంది. చర్మం పై ఏవైన గాయాలు అయినప్పుడు బాక్టీరియ చర్మం లోపలికి ప్రవేశించడానికి, అలాగే చేతులు ద్వారా రోగాలు ఒకరి నుండి మరొకరికి వ్యాపించడానికి అవకాశం ఉంది. కాబట్టి చేతులను శుభ్రం చేసుకోవడం చాలా అవసరం.

లిచేతులను ఎప్పుడు శుభ్రం చేసుకోవాలి
పిల్లలతో సహా ప్రతి ఒక్కరూ మలాన్ని తాకిన తర్వాత
ఆహారాన్ని ముట్టుకునే ముందు
ఆహారం తినే ముందు
పిల్లలకు ఆహారం తినిపించే ముందు
ఆనారోగ్యంతో ఉన్న వారికి భోజనం పెట్టే ముందు మరియు మందులు ఇచ్చేముందు
చర్మపు గాయలు తాకినపుడు
పచ్చి మాంసాన్ని తాకినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు మరియు ముక్కు చీదినప్పుడు
పెంపుడు జంతువులను తాకినప్పుడు మరియు వాటిని కడిగినప్పుడు
ప్రయాణం చేసినపుడు
చిన్నపిల్లలు బడి నుండి ఇంటికి వచ్చిన తరువాత చేసుకోవాలి.




లిఎలా శుభ్రం చేసుకోవాలి
చేతులను సబ్బు లేదా హాంద్ వాష్ రుద్దుకొని నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. చేతి గోళ్ళను ఎప్పటికప్పుడు కత్తిరించుకొని మట్టిచేరకుండా చూసుకోవాలి.ముందుగా చేతులని నీటితో తడుపుకోవాలి. ఇప్పుడు సబ్బు రుద్ది, ఒక అరచేతిని మరో అర చేతితో రుద్ది, చేతి వేళ్ళ మధ్య వేరే చేతి వేళ్ళు వేసి రుద్ది, 5 వేళ్ళ కొనలను కలిపి అరచేతితో రుద్ది, తరువాత చేతి వెనక మణికట్టు వరకు రుద్ది, వేళ్ళు దగ్గర చేసి అరచేయి పొత్తిలి చేసి చేతితో చుట్టురా శుభ్రపరచాలి. 20 సెకండ్ల వరకు 5 సార్లు రుద్ది చివరగా నీళ్ళతో కడగాలి.చేతులను శుభ్రం చేసుకోవడం వలన ఆనారోగ్యాన్ని కలిగించే క్రిములు మన శరీరం లోనికి ప్రవేశించకుండా ఉంటాయి.వ్యాధులు ఒకరి నుండి మరొకరికి వ్యాపించకుండా ఉంటాయి.భోజనం తయారు చేసేటప్పుడు చేతులను కడుక్కోవడం వలన భోజనంలోనికి క్రిములు చేరకుండా ఆపవచ్చు.భోజనం తినేముందు చేతులను శుభ్రం చేసుకోవడం వలన క్రిములు శరీరం లోనికి ప్రవేశించకుండా ఉంటాయి.నీళ్ళు, సబ్బు మరియు శానిటైజర్లను ఉప యోగించాలి. శానిటైజర్లను ఉప యోగించడం వలన బాక్టీరియా మరియు క్రిములను 60% వరకు తొలగించవచ్చు. అలాగే ఒకటి లేదా రెండు శానిటైజర్ చుక్కలను చేతుల పై వేసుకొని వేళ్ళ సందుల మధ్యన కూడా అంటుకొనేలా చూసుకోవాలి, తరువాత కొద్దిసేపు చేతులను ఆరబెట్టుకోవాలి. ఎక్కువగా సబ్బులను ఉపయోగించడం వలన చర్మం పొడిబారిపోతుంది. మనం రోజూ వాడే సబ్బులు చర్మంలో ఉండే సహజ నూనెలను గ్రహించడం వలన చర్మం పొడిగా మారి దురదలకు కారణమవుతుంది. కావున రసాయనాలు లేని సబ్బులను మాత్రమే చేతులను శుభ్రపరిచేందుకు ఉపయోగించు కోవాలి. సాంప్రదాయ శానిటైజర్లను ఉపయోగించి కూడా మన చేతుల నుండి క్రిములను తొలగించవచ్చు. అవి సున్ను పిండి, పసుపు, వేడినీళ్ళూ మరియు నిమ్మకాయ మిశ్రమం, కలబంద, తేయాకు, పొద్దు తిరుగుడు నూనెతో చేసిన శానిటైజర్లను ఉపయోగించి చేతులను శుభ్రంగా కడుక్కోవచ్చు.మనం చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోకపోతే క్రిములు మన శరీరంలోనికి చేరి వ్యాపించి వ్యాధులను కలుగచేస్తాయి. గోళ్ళు పెద్దవిగా ఉంటే గోళ్ళ కింది బాగాన మట్టి రూపంలో క్రిములు నిలువ ఉంటాయి. కాబట్టి గోళ్ళను ఎప్పటికప్పుడు కత్తిరించు కోవాలి.పిల్లలు మట్టిలో ఆడుతారు కనుక తరచుగా చేతులను కడుక్కోవడం పిల్లలకు అలవాటు చేయాలి. అదే విధంగా పిల్లలకు తినడానికి ఏదైనా ఇచ్చేముందు పిల్లల చేతులు శుభ్రంగా ఉన్నాయో లేదో పరిశీలించాలి. మీ చేతులను సింక్ కింది బాగాన తగలకుండా చూసుకోవాలి ఎందుకంటే మీరు కడిగిన క్రిములు మరల తిరిగి మీ చేతులకు అంటుకునే ఆవకాశం ఉంటుంది. చేతులను బాగా కడిగిన తరువాత ఒక మెత్తటి పొడి బట్టతో మీ చేతులను తుడుచుకోవాలి.చేతుల శుభ్రత ద్వారా అనేక వ్యాధులను దూరం చేయవచ్చు.అందరం చేతులను శుభ్రంగా ఉంచుకోండి..రోగాలను నుండి ఉప శమనం పొందండి..

కామిడి సతీష్ రెడ్డి( బయాలజీ టీచర్)
ములుగు పల్లి ఉన్నత పాఠశాల
,జయశంకర్ భూపాలపల్లి జిల్లా
.9848445134.

## తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ లో భూపాల్ పల్లి సైన్స్ టీచర్లు

**సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి**

కాకతీయ యూనివర్సిటీ లో మూడు రోజుల పాటు జరుగుతున్న తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ లో భూపాల్ పల్లి జిల్లాకు చెందిన సెన్స్ ఉపాధ్యాయులు వివిధ అంశాల మీద జరిగిన సెమినార్స్ లో పాల్గొని చర్చ కార్యక్రమం లో వివిధ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ల ల తో అనుభూతులు పంచుకుని వివిధ ప్రశ్నలను కూడా సంధించారు జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి ఆధ్వర్యం లో సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొని అనేక విషయాలు తెలుసుకున్నామని ఉపాధ్యాయులు అన్నారు జిల్లాలోని పాఠశాలల్లో సెన్స్ పట్ల విద్యార్థులకు మరింత అవగాహన కల్పిస్తామని సైన్స్ టీచర్లు అన్నారు ఈ సైన్స్ కాంగ్రెస్ లో ఫిజికల్ బయాలజీ స్కూల్ అసిస్టెంట్స్ కామిడి సతీష్ రెడ్డి కుసుమ వెంకటేశ్వర్లుకొమ్మ జ్యోతి కే పద్మ బి రవి కే రవీందర్ షకీరా బేగం వెంకటేశ్వర్లు దేవేందర్ రెడ్డి రజిత పాల్గొన్నారు




## కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి నీ కలిసిన ఆదిలాబాద్ ఎం పీ గోడం నగేష్

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 20 బజార్ హత్నూర్**

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ నేడు కేంద్ర భారీ పరిశ్రమల శాఖామంత్రి కుమార స్వామి ని కలసి అదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ గురించి చర్చించడం జరిగింది దీనికి ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు



# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారము తాసిల్దార్ సురేష్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు చేతుల మీదుగా 78 మందికి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రతి ఆడబిడ్డకు అండగా కళ్యాణ లక్ష్మి తోపాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆగుళ్ల రాజేశం, ప్రశాంత్, భాను చందర్, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ పట్టణ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు తౌట్ అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులు విక్కీ, జనరల్ సెక్రెటరీ తేజ, సన్నీ యాదవ్, మొహమ్మద్ యునుస్, గోపు మహేష్ కుంట సంతోష్ గౌడ్, పద్మారావు, కుందార శ్రీను, దయాకర్, షేక్ వహాబ్, సయ్యద్ మజార్, సయ్యద్ రియాజ్, సట్ల ప్రవీణ్, విద్యాసాగర్, పుల్లయ్య, నవీన్, మేక నాగేష్, గోపూశన్న డి సాయన్న, మొహమ్మద్ అన్వర్, మెట్టు అశోక్, నల్ల గంగు, చాట్ల నరేష్ పాల్గొన్నారు.




# రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారు..

## జయంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవనంలో, వినాయక్ నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ కుటుంబం, దేశం కోసం ప్రాణాలు అర్పించిందని తెలిపారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని, ఐటి రంగాన్ని అభివృద్ధి చేశారని, గ్రామాల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి జరుగుతుందని, పంచాయతీలకు నేరుగా నిధులు విడుదల చేయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, ఎస్సి సెల్ నగర అధ్యక్షులు వినయ్, అవిన్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు సుభాష్ జాదవ్, లవంగ ప్రమోద్, రాజేంద్రప్రసాద్, బంటు బలరాం, అపర్ణ, ఆడే ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



# పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, పుల్లూరు లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికే అంకితం చేశారని అతి చిన్న వయసులోనే ప్రధాన మంత్రి కావడం జరిగిందని ఈ దేశంలో పేద ప్రజలు ఉండద్దనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఐటి రంగాన్ని తీసుకొచ్చింది, 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించింది, బ్యాంకులను జాతీయ చేసిన ఘనత రాజీవ్ గాంధీ కే దక్కుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం పేద ప్రజల కోసం పాటుపడే కుటుంబమని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడానికి దృఢ సంకల్పంతో పార్టీలో పని చేయాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీల్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకంరాజు, ఎండి శుకూర్, ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సోతుకు ఉదయ్, బుర్ర ఆంజనేయులు, మంద తిరుమల్, మహంతు అర్జున్, బండి శంకర్ గౌడ్, ఎండి చోటేమియా, రాయ భారపు కిరణ్, సట్ల సంతోష్, భూమయ్య, రాజకుమార్, శ్రీనివాస్, ప్రభాకర్, షరీఫ్, తిరుపతి, సురేందర్, రాజేష్, గణేష్, లక్ష్మణ్, మల్లేష్, కిరణ్, సతీష్, సాయి, దేవేందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తిదారుల కంపెనీ షోరూంను ప్రారంభించిన నాబార్డు డి. డి. ఎం. మనోహర్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రంలో స్కిల్ హ్యాండ్లూమ్ అమరచింత చేనేత ఉత్పత్తిదారుల కంపెనీ షోరూం ను నాబార్డు డీడియం మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ రూరల్ మార్ట్ నాబార్డు వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. రెడీమేడ్ షాపును కంపెనీ డైరెక్టర్ పోబ్బతి వెంకటస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్. డి. ఎం, ఆర్ఎస్ఈటిఐ, ఆర్డీఎస్ కంపెనీ మెంబర్స్, కంపెనీ సీఈవో మహంకాళి చంద్రశేఖర్, టైలరింగ్ యూనిట్ మెంబర్స్, పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చికిత్స కోసం 1.70 లక్షల ఎల్ఓసి అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ


భీంగల్ మండలం కుప్కల్ గ్రామానికి చెందిన బాజం రమేష్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ చేరగా, ఆయన శస్త్ర చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్రెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.70 లక్షల ఎల్ఓసిని కార్యకర్తల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనంత రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్ర, నాయకులు పల్లె శేఖర్, కొరాడి లింబాద్రి, బొర్రన్న, నారాయణ, మహేష్ పాల్గొన్నారు.



# గణేష్ మండపాల నిర్వాహకులు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి : ఎస్పీ డా.జి.జానకి షర్మిల

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, ఆగస్టు 20.

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం పోలీసు అధికారులతో జూమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పని తీరును మరింత సమర్ధవంతంగా చేయడం, ప్రజలకు త్వరిత న్యాయం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక అంశాలపై చర్చించి కొన్ని సూచనలు చేశారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని,ముఖ్యంగా POCSOకేసుల్లో వీలైనంత త్వరగా కోర్టుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని, ప్రజావాణి/CCC పిటిషన్లను త్వరగా పరిష్కరించడం వంటి అంశాలపై అధికారులకు, సిబ్బంది కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే గణేష్ మండప నిర్వాహకులు తప్పని సరిగా అనుమతి కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండప ప్రదేశం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలతో తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్‌లైన్‌లో అనుమతులు జారీ చేస్తారు. అనుమతి పత్రం, QR కోడ్, పోలీస్ సూచనలు మండపం వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలి అని తెలియ జేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు పాల్గొన్నారు.




# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ పట్టణం అంగడి బజార్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, చైర్మన్ సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేసి, ఆయన చిరస్మరణీయులని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబా ఖాన్, దేగాం ప్రమోద్, పులి గంగాధర్, నీరజ్, బట్టు శంకర్, గిరి, మీసాల రవి, మెహబూబ్, అబ్దుల్ నయీమ్, కొక్కెర భూమన్న, శ్రీకాంత్, హబీబ్, ఉస్మాన్, పెద్ద పోశెట్టి, నర్మే శ్రీనివాస్, ప్రసాద్, పాషా, అలీం, సంతోష్, కిషోర్, చిక్యాల నవీన్, దినేష్, గౌస్, వాసి పాల్గొన్నారు.





# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు విద్యార్థుల ఎంపిక

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి పలువురు విద్యార్థులను ఎంపిక చేశారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి సంగీత ఆధ్వర్యంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో గిరిజన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఇటీవల దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 19 మంది దరఖాస్తు చేసుకోగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో బుధవారం విద్యార్థులను ఎంపికకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో డ్రా నిర్వహించి, ఆరుగురి విద్యార్థులను ఎంపిక చేశారు.

# గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపుల కోసం ఆన్‌లైన్ తప్పనిసరి :సీఐ శశిధర్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

మందమర్రి పిఎస్ సర్కిల్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాల్సిందిగా మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలుపుతూ పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ భద్రత, బందోబస్తు కొరకు గణేష్ మండపాలు నిర్వహిస్తున్న వారు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల ఏర్పాటు ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆన్‌లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కొరకు మాత్రమే. ఈ సమాచారం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుందని అన్నారు. పోలీస్ శాఖ ఆన్‌లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుందని అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ఆన్‌లైన్‌లో లింక్ https://policeportal.tspolice.gov.in/ %పండుగ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు వారికి సహకరిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నవరాత్రులు, శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు.



# బీజేపీ బూత్ సంపర్క్ అభియాన్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తరలి వెళ్లి 11 సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు అల్లకొండ శేఖర్, మండల ప్రధానకార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు సుంకరి చిన్నయ్య, కాల రవి, నాయకులు కళ్లెం సుధాకర్, తోపారం అశోక్, వై లింగాగౌడ్, శేరియాల జగన్, దొనకంటి చిన్నయ్య, మగ్గిడి లింగం, చీరణ్మయి, సంజయ్, అరుణ్, విష్ణు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంట్రీబ్యుటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకై మద్దతు తెలుపుతూ...,

## పోస్టర్ను ఆవిష్కరించిన తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయలక్ష్మి

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా**

సెప్టెంబర్ 1వ తేదిన పీఆర్టియూ టియస్ సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నా పోస్టర్ ను మండల తహసీల్దార్ శ్రీనివాసులు యంపిడిఓ, డి. విజయలక్ష్మీ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఈ ధర్నా పోస్టర్ ఆవిష్కరణలో పీఆర్టియూ టియస్ కృష్ణ మండల అధ్యక్షుడు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, ప్రదాన కార్యదర్శి యం ఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షుడు అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి విరుపాక్షప్ప, కార్యదర్శి ఖాశీం అలీ, సభ్యురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతకు బిజెపి, బీఆర్ఎస్సే కారణం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

యూరియా కొరతకు బిజెపి, బీఆర్ఎస్సే కారణమని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి ఆరోపించారు. వరి సాగు అత్యధికంగా ఉన్న తెలంగాణకు యూరియా తగినంత కేటాయించాలని సంబంధిత మంత్రి నడ్డాకు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విన్నవించినా స్పందన కరువైందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు కొండం రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణపై యంత్రాంగం నిర్లక్ష్యం

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 20 బజార్ హత్నూర్**

బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలో మురుగు నీరు, పెంటకుప్పలు నిలిచి దోమల ఆవాసంగా మారిన అంశాన్ని కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు విషపురుగులకు ఆవాసంగా మరి స్థానికులకు ప్రమాదం పొంచి ఉంది. ఇకనైన అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# తల్లి వర్ధంతి రోజు సామాజిక సేవ చేయడం గొప్ప విషయం

## బోథ్ ఎస్సై శ్రీ సాయి..

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 20 బజార్ హత్నూర్ బోథ్**

బోథ్ మండల కేంద్రంలో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 165 విద్యార్థులకు నోట్ బుక్స్,స్టడీ మెటీరియల్ పంపిణీ. మోడల్,నవోదయ,గురుకుల సీటు వస్తె మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున 1000 రూపాయల బహుమతి..తల్లి వర్ధంతి రోజు సామాజిక సేవలో భాగంగా ప్రాథమిక పాఠశాల లోని 165 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా బోథ్ ఎస్సై శ్రీ సాయి హాజరయ్యారు అనంతరం బోథ్ ఎస్సై శ్రీ సాయి మాట్లాడుతూ తల్లి పేరు మీద మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి సేవలు చేయడం చాలా గొప్ప విషయమని అలాగే మాసం అనిల్ కుమార్ తన తల్లి మాసం లక్ష్మి 16 వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణ కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో 165 విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం గొప్ప విషయం అని ఇలా ప్రభుత్వ పాఠశాల కి ప్రోత్సాహం ఇస్తూ విద్యార్థుల చదువు కి అభివృద్ధి కి బాటలు వేయడం గొప్పదని తెలిపారు అలాగే విద్యార్థులు కష్టపడి నవోదయ,ఆదర్శ,గురుకుల లో సీటు సాధించాలి అని తెలిపారు అంతేకాకుండా ఇంకా విద్యార్థుల చదువు కి ఏమి అవసరం ఉన్న తెలపాలి అని ప్రతి ఒక్కరు దృఢంగా చదివి జీవితం లో ఉన్నత స్థానం లో ఉండాల అని కోరారు అనంతరం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ మా అమ్మ మాసం లక్ష్మీ చనిపోయి 16 సం,,అయింది అని ప్రతి సంవత్సరం అమ్మ పేరు మీద సామాజిక సేవ చేయడం జరుగుతుంది అని ఈ సం,, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రోత్సాహం ఇద్దాం అని వారి చదువులకు బాసట గా ఉందాం అని ఉద్దేశం తో 165 విద్యార్థులకు బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది అని అలాగే మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ తరుపున ఈ పాఠశాల లో 5 వ తరగతి చదివే విద్యార్థులు కి నవోదయ,ఆదర్శ,గురుకుల సీటు సంపాదిస్తే విద్యార్థికి 1000 రూపాయలు అందిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయురాలు రజిత,ఉపాధ్యాయులు బైరీ సతీష్ కుమార్,నవ్యశ్రీ,అనసూయ, సవిత,మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కదేరుగుల రాజశేఖర్,చవాన్ గజ్జు, వినీల్ మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు



# ఘనంగా ఐటీ విప్లవ పితామహుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 20 బజార్ హత్నూర్**

ఆధునిక భారత రూపకర్త, ఐటీ విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను నేరడిగొండ పట్టణ కేంద్రంలోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాడు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ. రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు,మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్,మాజీ సర్పంచ్ ఆత్రం నాగేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సతీష్ నాయక్, బోలశెట్టి రాములు,పాల శంకర్,గంధం నవీన్, కపిల్ జాదవ్,భీమ్ రావు, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్,ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పాలవాగు పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 20 బజార్ హత్నూర్**

సిరికొండ మండలలోని కుంటాగూడ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం పాలవాగు ప్రభుత్వ పాఠశాలకు గుర్తింపు యూడైస్ నంబర్ 36014102423 వచ్చిందని కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో అంగన్వాడీ సెంటర్ కూడా రాబోతుంది. గత వారం కింద జిల్లా కలెక్టర్ ని కలిసి మా ఊరులో చిన్న పిల్లలు ఉన్నారు కాని చదవిస్తా మంటే బడి లేదు సార్ లేదు గతం ఎన్నో సార్లు పాలవాగు గురించి ఎన్నో సార్లు వివిధ దిన పత్రికల్లో బడి గోస వచ్చింది కాని గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. మేమున్నామని సిరికొండ యువజన సంఘము (యువసేన) స్వంతంగా రేకుల షెడ్డు వేసి, ఒక వాలంటీర్ ఏర్పాటు చేశారు. ఇచ్చోడ ఎస్సై శంకర్ నాయక్ కొన్ని రోజులు బడికి తోడ్పాటు అందిచడం జరిగింది. సిరికొండ మాజి జడ్పీటీసీ కుంరం చంద్రకళ-రఘురామ్, రిమ్మ మాజి సర్పంచ్ అనిల్ ఆధ్వర్యంలో సిరికొండ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్, కుంటాగూడ గ్రామ పంచాయతీ ప్రజలూ జిల్లా కలెక్టర్ రాజర్శి షా కు అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వపరంగా గుర్తింపు జారీ చేశారు.



# బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

బాలికల ఉన్నత పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్. ఐ. ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఎఫ్. ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. రాఘవ మాట్లాడుతూ అమరచింత మండల కేంద్రం లో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో 6 తరగతి నుంచి 10వ, తరగతి వరకు పాఠశాల ఉన్నది ఆ పాఠశాలలో విద్యార్థులకు సరిపడిన గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంట చేయడానికి సంబంధించిన గది సక్రమంగా లేక వర్షాకాలం ఆ గది కూలే పరిస్థితి దాపరిచిందన్నారు. బియ్యాని నిలువ చేసే రూమ్ సరిగా లేదని అన్నారు. బియ్యం నిలువకు ప్రత్యేక గది ఉండాల్సి అవసరం ఉందని అన్నారు. అమరచింత జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్. ఎఫ్. ఐ. సంఘం సమస్యల పైన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పట్ల అధికారులు స్పందించకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అఫ్రోజ్, రమేష్, శ్రీకాంత్, అఖిల్ తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా

## జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్, ఆగస్టు 20 :

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచిం చారు. కాగా, 'డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్ ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్)' పోర్టల్ ద్వారా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు.




ఈ పోర్టల్ సహాయంతో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, ప్రాంతీయ రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించి, చిరస్మరణీయులను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు కొండం రాజిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుంగాపూర్ లో నీటి ట్యాంకును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :


జిల్లా ఆదిలాబాద్,నార్నూర్ మండలంలోని సుంగాపూర్ లో తాగునీటి సమస్య పరిష్కారం అయినందున గ్రామస్తుల్లో ఆనందం,పండుగా వాతావరణం నెలకొంది.సుంగాపూర్ లో గత కొన్నేళ్లుగా గ్రామస్తులు నీటి ఎద్దడి సమస్యతో బాధపడుతున్న సందర్భంగా శాశ్వత పరిష్కారం కొరకు బావి నుండి పైపులు వేసి గ్రామం లో రెండు నీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు.నీటి ట్యాంకులను బుదవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఐటిడిఏ పిఓ ఖుష్బు గుప్తా,అటవీ శాఖ అధికారి బాజీరావ్ పాటిల్ కలిసి ప్రారంభించారు.అంతకుముందు గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో మేళతాళాలతో అతిథులకు ఘన స్వాగతం పలికారు.సుంగాపూర్ లో గ్రామం లక్క సాగు ప్రాజెక్ట్ ద్వారా గ్రామంలోని 30 కుటుంబాలకు లబ్ధి చేకూరిందని,గ్రామ పరిధిలో 500 మోదుగ చెట్లు నాటడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామస్థుల ఆర్థిక స్థితి మెరుగుపడనుందన్నారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామస్థుల స్పందన ప్రశంసనీయమని పర్యావరణ పరిరక్షణతో పాటు జీవనోపాధికి తోడ్పడే ఈ విధమైన కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత జరగలానే ఆకాంక్ష గ్రామస్థుల్లో కనిపిస్తోందన్నారు.నీటి సమస్య పరిష్కారానికి కలెక్టరేట్,ఐటిడిఎ నిధుల మంజూరు,అటవీ శాఖ అధికారి సహయ సహకారాలు తో ఫాస్టెస్ట్ పర్మిషన్ రావడం,గ్రామస్తుల సహకారం,సమిష్టి సమన్వయం తో సమస్యను పరిష్కరించుకున్నామని అన్నారు.ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ నీటి సమస్యను పరిష్కరించేందుకు అందరూ సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు.తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారికి ఐటిడిఏ తరపున పాల డబ్బాలు తదితర సహాయం అందించడం జరుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్,దుర్గుపటేల్,సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చేగుంట నుండి అయిన పూర్ గ్రామానికి వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి కింద నిలిచిన నీరు అవస్థలు పడుతున్న గ్రామస్తులు.....

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా

మండలంలోని చేగుంట నుండి అయినా పూర్ గ్రామానికి వెళ్లాలంటే చేగుంట రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుండి గ్రామానికి వెళ్లాలి. అండర్ బ్రిడ్జి కింద వర్షాకాలం వస్తే చాలు 2నుండి 3ఫీట్ల వరకు నీళ్లు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. మా గ్రామానికి వెళ్లాలన్నా రావాలన్నా ఇదే ప్రధాన దారి రాత్రి వేళలో గ్రామంలోని అత్యవసరంగా ఆసుపత్రులకు టూ వీలర్ పై వెళ్లాలంటే కారులో వెళ్లాలంటే కూడా భయపడుతుంటారు. రాత్రి వేళల్లో నీళ్లల్లో పడిపోయి ప్రమాదానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ రైల్వే బ్రిడ్జి కింద రోడ్డును బాగు చేయించాలని ప్రతి సంవత్సరం మండల అధికారులకు జిల్లా అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసిన కూడా అధికారులు ఎవరూ స్పందించలేదు. ఈరోడ్డు విషయంపై సోమవారం జిల్లా కలెక్టర్ గారికి అయిన పూర్ గ్రామస్తులు నరసింహారెడ్డి, బసిరెడ్డి మా గ్రామానికి వెళ్లే రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీరు నిలవకుండా రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు.




# ఆధునిక భారతానికి పునాదులు వేసిన మహానేత కార్పొరేటర్ పుష్పానగేష్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ఆధునిక భారతానికి పునాదులు వేసిన మహానేత రాజీవ్ గాంధీ అని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పానగేష్ అన్నారు బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించిన కార్పొరేటర్ పుష్పానగేష్ మాట్లాడుతూ భారత ఐటి విప్లవానికి శ్రీకారం చుట్టిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు నవోదయ విద్యాలయాల స్థాపకుడు దేశ అభివృద్ధి కోసం తన జీవితం అర్పించిన ప్రజానాయకుడు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నివాళు లు అర్పించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మావీన్ గౌడ్ పీటర్ రాంజీ శాంతమ్మ హన్మంతు రమేష్ సురేష్ రాకేష్ కిశోర్ ఖాజా తదితరులు పాల్గొన్నారు



# విడిసిల ఆధిపత్యానికి చెక్

## : జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్ భారత లక్ష్మీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆధిపత్యం, అణచివేత, సామాజిక వెలివేత, చట్టం మాకు లెక్కలేదనే భావాజాలం, మేము చేసిన తీర్మాణమే అంకుశం అంటూ పెడపోకడలకు పోయిన గ్రామ అభివృద్ధి కమిటీల అన్యాయపు ఆగడాలు అంతమయ్యే దిశగా అడుగులు పడుతున్నాయని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్ భారత లక్ష్మీ పేర్కొన్నారు. తాళ్ల రాంపూర్ లో ఏర్పాటు చేసినా న్యాయ విజ్ఞాన సదస్సు లో న్యాయమూర్తి మాట్లాడారు. ఒక కులాన్నే లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టిలో పడిన తాళ్ళ రాంపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ అఖరుకు మారిందని అన్నారు. గ్రామాల్లో విడిసిల చట్ట వ్యతిరేక చర్యలు వద్దంటు చేసిన హితబోధను విన్న విడిసిలు క్రమక్రమంగా న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థల ఆలోచనకు ఆచరణ రూపం ఇస్తున్నాయి. తాళ్ళ రాంపూర్ విడిసి రద్దు చేసుకుని ఆదర్శంగా నిలుస్తున్నది. బహిష్కరణలు, జరిమానాలు, సాంఘిక వెలివేతలు లేని గ్రామంగా మారబోతున్నది. తాజాగా ఆర్మూర్ మండల పరిధిలోని సుర్బీర్యాల్ గ్రామంలో సర్వజన సంఘం రద్దు చేసుకొని, అధికార వ్యవస్థలతో కలిసి నడవబోతున్నది. అ గ్రామంలో నీటి పారుదల శాఖ స్థలంలో నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ కు గ్రామ పంచాయతీ అనుమతి ఉన్నదా లేదా అనేది విచారించి, మడిగెల కిరాయి డబ్బులు ఎవరి జేబులోకి వెళుతున్నాయో నివేదిక సమర్పించాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆదేశించడంతో నివేదికలు రూపొందించిన ఆర్మూర్ మండల తహసీల్దార్, నీటిపారుదల శాఖ అధికారులు గ్రామంలో చెరువు స్థలంలో అక్రమంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించారని తేలడంతో మడిగెలలలో కిరాయికి ఉన్నవారికి నోటీసులు ఇచ్చి మడిగెలను




అధికారులు మూసేయించారు. రెండు వివాదాలు తాళ్ళ రాంపూర్, సుర్బీర్యాల్ విడిసిలలో మార్పు, మిగితా విడిసిలకు ఆదర్శప్రాయంగా నిలవాలని బుద్ధిజీవుల బలమైన కోరిక. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కృషి, పోలీసు, కార్యనిర్వాహక శాఖల సహకారం వెరసి ఉమ్మడి కార్యాచరణ కార్యరూపం దాల్చిందని తాళ్ళ రాంపూర్, సుర్బీర్యాల్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు, జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఆర్మూర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

## శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు : సీ.పీ సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 20 :**



ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతి పాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతా వరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామ రస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను నిషేదించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండపాల వద్ద రాత్రి సమయంలోనూ నిర్వాహకులలో ఎవరో ఒకరు తప్పనిసరిగా బస చేయాలని సూచించారు. కాగా, వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కాగా, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరివారు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృ ద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్స వాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాలవ్య, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవి బాబు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలూరు లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 20 :**



ఆలూరు మండలంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్, తహసీల్దార్ కార్యాలయాలను కలెక్టర్ సందర్శించారు. ముందుగా కల్లడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. స్థానికంగానే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని, డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ పక్కాగా అమలు కావాలని, గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను విరివిగా నిర్వహించాలని సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని, గర్భిణీల నమోదు, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. అనంతరం కలెక్టర్ కల్లడి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. నూటికి నూరు శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు అమలు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, టెక్నికల్ విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని అన్నారు. ఫేస్ రికగ్నేషన్ హాజరు సంపూర్ణంగా అమలు అయ్యేలా రోజువారీ పర్యవేక్షణ చేయాలని పాఠశాలల హెచ్.ఎం నాగరాజును ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన కలెక్టర్, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో ఏవైనా కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించారా? అని ఆరా తీశారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, తాగునీటి వసతి వంటి సదుపాయాలు అవసరం ఉన్న పక్షంలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ మిగిలి ఉన్నప్పుడే, కొత్త స్టాక్ తెప్పించుకోవాలని ఎరువుల గోడౌన్ నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణ చర్యల గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించేలా చూడాలని, తద్వారా పంచాయతీకి ఆదాయం కూడా సమకూరుతుందని అన్నారు. ఆలూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని తహసిల్దార్ రమేష్ ను ఆదేశించారు. ఆలూరు లో నూతనంగా చేపడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ ఎం.గంగాధర్, స్థానిక అధికారులు ఉన్నారు.

# దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు.

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న పంటలు నీట మునగడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.రైతులు అధైర్యపడవద్దని అన్ని విధాల ఆదుకునేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.అటు అధికారులు సైతం గుంట భూమిని కూడా వదలకుండా నష్టపోయిన ప్రతి భూమిలో సర్వేలు నిర్వహించి,త్వరితగతిన నివేదికలు సమర్పించాలని సూచించారు.ఆదిలాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో గత మూడు రోజులుగా విస్తృతంగా ఎమ్మెల్యే పర్యటిస్తున్నారు.ఇందులో భాగంగానే బుధవారం జైనథ్ మండలంలోని పెండల్వాడ,బాలపూర్,సాంగ్వి,కౌఠ,పెన్ గంగా నది పరివాహక గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు వెంటబెట్టుకొని పర్యటించారు.ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి,రైతులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని కల్పించారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో దాదాపు 20 నుండి 22 వేల ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా ఉందన్నారు.ప్రస్తుతం రైతుకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని,రైతులెవ్వరు అధైర్యపడవద్దని తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు.రైతులు సాయ పెట్టుబడికి తెచ్చిన అప్పులు బ్యాంకు రుణాలను ఏ విధంగా వెసులుబాటు చేయాల లేదా రీ షెడ్యూల్ చేయాలా అనే అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు.ఎమ్మెల్యే వెంట పలువురు వ్యవసాయ శాఖ అధికారులు,బిజెపి నాయకులు కరుణాకర్ రెడ్డి,అశోక్ రెడ్డి,విజయ్,ఉల్లాస్ రెడ్డి,నరేష్,రాందాస్,రమేష్,శ్రీకాంత్ రాకేష్,వైభవ్,సంతోష్,పొచ్చిరాం తదితరులు ఉన్నారు.



# ఈనెల 22న జిల్లా బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయండి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమావేశాన్ని ఈనెల 22న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి తెలిపారు. బుధవారం బాల్కొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి అధిక సంఖ్యలో బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, బిసి ఇంటలెక్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు జిల్లాలోని బీసీ కుల సంఘాలు, బీసీ మేధావులు,బీసీ ఉద్యోగులు వ్యాపారస్తులు హాజరు కావాలన్నారు.

# రాజీవ్ గాంధీ స్ఫూర్తిదాయకంతో ప్రజాపాలన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాదులోని గాంధీభవన్లో బుధవారం జరిగిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ త్యాగం, ధైర్యం, పాలన, పారదర్శకత, ప్రజాక్షేమం ఆలోచన,ప్రజాస్వామ్య విలువల రక్షణ, యువతకు స్ఫూర్తిలో ఆయన అడుగు జాడలలో ఈ ప్రజా పాలన జరుగుతున్నదని పేర్కొన్నారు. మొహమ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఆయన దృష్టికి వచ్చిన పలు సమస్యలను వినతులను స్వీకరించి అధికారులతో మాట్లాడి పరిష్కరించే ప్రయత్నం చేశారు.





# భద్రాచలం వద్ద ప్రమాదస్థాయిలో గోదావరి

భద్రాచలం,ఆగస్ట్20(సమయజ్యోతి):

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చుతుంది. మొదట ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి నీటి ప్రవాహం ఉంది. ప్రస్తుతం అక్కడ 43.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. తెలంగాణాలోని లక్ష్మీ బ్యారేజ్ నుంచి 9.04 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో భద్రాచలానికి ఇన్ ఎ÷–లో పెరిగింది. దీంతో ప్రతి అరగంటకు అక్కడ ప్రవాహం పెరుగుతోంది. దీనికి తోడు ప్రాణహిత నుంచి వరద నీరు భారీగా చేరడంతో ఉధృతంగా మారింది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ వద్ద 9.90 అడుగుల నీటి మట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లు– పైకి లేపి సముద్రంలోకి 7.40 లక్షల క్యూసెక్కులని విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ వద్ద కూడా నీటి ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

# కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం ఉధృతి

భూపాలపల్లి,ఆగస్ట్20(సమయజ్యోతి):

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద పోటెత్తింది. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# భారీ వర్షాలతో చెరువుకలు జలకళ

## అలుగు పోస్తున్న పలు జలాశయాలు

కామారెడ్డి,ఆగస్ట్20(సమయజ్యోతి):

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు నిండుకుండలా మారాయి. జిల్లాలోని 414 చెరువులు అలుగు పారుతున్నాయి. 15 రోజుల కిందటివరకు జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో నీటి నిల్వలు లేవు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలాశయాల్లోకి భారీగా నీళ్లు చేరాయి. ఎగువన ఉన్న సింగూర్, పోచారం ప్రాజెక్టుల నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 3 రోజులుగా భారీగా వరద వస్తోంది. నిజాంసాగర్ లో దాదాపు పూర్తిస్థాయిలో నీరు చేరింది. నిజాంసాగర్ ఫుల్ కెపాసిటీ– 17.8 టీ–ఎంసీలుకాగా ప్రస్తుతం 15.943 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ ఫ్లో 80వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. మంగళవారం 16 గేట్లు– ఎత్తి 85 వేల క్యూసెక్కుల నీటిని మంజీరానదిలోకి వదిలారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు కెపాసిటీ– 1.237 టీ–ఎంసీలకు గాను ప్రస్తుతం 1.164 టీ–ఎంసీల నీరు నిల్వ ఉంది. 5 గేట్లు– ఎత్తి వరద నీటిని బయటకు వదిలారు. కళ్యాణి ప్రాజెక్ట్ లో పూర్తి నీటిమట్టం 409 మీటర్లు కాగా 408 మీటర్ల వరకు నీరుంది. సింగీతం రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీని పూర్తి మట్టం 416 మీటర్లు కాగా 416 మీటర్ల వరకు నీరు నిల్వ ఉంది. పోచారం, కళ్యాణి, కౌలాస్ సింగీతం రిజర్వాయర్ లు నిండాయి. వానకాలం, యాసంగి పంటలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది. జిల్లాలో మొత్తం 1,515 చెరువులు ఉండగా దాదాపు సగం చెరువులు నిండాయి. 173 చెరువుల్లో 25 శాతం వరకు నీరుండగా, 262 చెరువులు 25 నుంచి 50 శాతం వరకు వరకు నిండాయి. 356 చెరువుల్లో 50 నుంచి 70 శాతం వరకు, 260 చెరువుల్లో 75 నుంచి 100 శాతం వరకు నీళ్లు ఉన్నాయని ఇరిగేషన్ ఆఫీసర్లు చెప్తున్నారు. 414 చెరువులు అలుగుపారుతున్నాయి.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఖమ్మం,ఆగస్ట్20(సమయజ్యోతి):

వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు రెవెన్యూలో నర్సింహాపురంలో నీట మునిగిన పత్తి చేలను ఆయన రైతులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూరల్ మండలంలో వర్షాల కారణంగా నల్లరేగడి నేలలు ఊట పెట్టి నీరు నిలిచాయన్నారు. రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న, పత్తి , మిరప పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పంటల బీమా లేకపోవడంతో ఒక్కో ఎకరానికి రూ.50 వేలు రైతులు నష్టపోయారని అన్నారు.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

## 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

## ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్20(సమయజ్యోతి):

రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు–దని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు.

# కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

## -ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు-మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము

## -యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం-అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్

హైదరాబాద్,ఆగష్టు20(సమయజ్యోతి):

ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు.మాకు ఢిల్లీలో ఆజ్ఞాపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అను గుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ–.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.



# త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

## -నకిలీ మందుల అమ్మకాలపై కఠిన ర్యలు-వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్,ఆగష్టు20(సమయజ్యోతి):

త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలం గాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ–అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వ హించారు. 2024 – 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలి పారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థ లపై చర్యలు తీసుకున్నామని వివ రించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం మెడిసిన్లుగా తేలా యని, సంబంధిత సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకు న్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషు లకు శిక్ష పడేలా చర్యలు తీసు కోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఆదే శించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహారించాలని నిర్ధేశిరచారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసి వేయాలని ఆదేశించారు నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజ నర్సింహ దిశానిర్ధేశర చేశారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసు కోవాలని నిర్ధేశిరచారు. యాంటి బయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించి యాంటిబయాటిక్స్ అమ్మ కాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డాక్టర్ల ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డ్రగ్ –టె–స్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మందులు, క్వాలిటీ– ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

# గిరిజన తండాల్లో రోడ్లు, మైళిక వసతులకు పెద్దపీట

## -గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల కు ప్రతిపాదనలు -ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

## -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,ఆగష్టు20(సమయజ్యోతి):

రాష్ట్రంలో అన్ని గిరిజన తాండాలు, గుడాలల్లో రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు అభివృద్ధికై– రాష్ట్ర గిరిజన శాఖ ద్వారా 700 కోట్ల రూపాయాలను ప్రతి పాదనలు తయారు చేసి ప్రభుత్వానికి అంద జేయండం జరిగిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ–, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు సచివాలయంలో విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన తాండాలను, గుడాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేసెందుకు ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ శాఖల అభివృద్ధికై– కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కూడా ప్రత్యేక దృష్టిసారించి రాబట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే తాను కేంద్ర గిరిజన శాఖ మంత్రి ఢిల్లీలో పలుమార్లు కలసి నిధులను విడుదల చేయాలని కోరడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలలో నాణ్యమైన బోజన సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో హాస్టల్ లలో అల్యూమినియం వంట పాత్రలు వాడకం వలన పలు సమస్యలు వచ్చేవని, వీటి స్థానంలో స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లా, మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ– ఏర్పాటు– చేసి బోజన నాణ్యతపై ఎప్పటికప్పడు పర్యవేక్షించడం జరుగు తుందని తెలిపారు. మండల స్థాయిలో ఃక్ష, ఃఉక్ష, ఉఃఐక్ష ఇతర శాఖల అధికారులతో తప్పనిసరిగా వసతి గృహాలను సందర్శించి ఎక్కడా సమస్య రాకుండా చూసెందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వసతి గృహాలలో కామన్ డైట్ ను అమలు చేస్తున్నట్లు–, అందుకు అవసరమైన కూరగాయలు, గుడ్లు, చికెన్ ఇతర వస్తువుల కోనుగోలు జిల్లా స్థాయి లో టెండర్ల ద్వారా పారదర్శకంగా కోనుగోలు చేసెందుకు ఏర్పాట్లు– చేస్తు న్నామని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందేచేస్తున్న నెలకు రూ.300 పించన్ ను 3000 రూపా యాలకు పెంచాలని కేంద్ర ప్రభు త్వానికి ప్రతిపాదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో సాంఘిక సంక్షేమ, గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని పాల్గొన్నారు.

# జూబ్లీహిల్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్

## రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల అధికారి సమీక్ష

హైదరాబాద్,ఆగష్టు20(సమయజ్యోతి):

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను దృష్టి పెట్టుకుని ఇక్కడ స్పెషల్ సమ్మరీ రివిజన్ ని÷–వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. స్పెషల్ సమ్మరీ రివిజన్ షెడ్యూల్‌పై ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ బుధవారం సమావేశమయ్యారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం ఉంటుందని ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూలై 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండినవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 17వ తేదీ వరకు క్లెయిమ్స్ , అబ్జెక్షన్లు స్వీకరిస్తున్నట్లు– తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీ లోపు క్లెయిమ్స్, అబ్జెక్షన్ల డిస్పోజల్ ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబర్ 30వ తేదీన ఫైనల్ ఓటరు జాబితా పబ్లికేషన్ ఉంటు–దని వివరించారు.

# మోసం కేసులో 'వ్యూహం' నిర్మాత దాసరి కిరణ్ అరెస్ట్

హైదరాబాద్,ఆగష్టు20(సమయజ్యోతి):

'వ్యూహం' సినిమా నిర్మాత దాసరి కిరణ్ ను ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్థిక లావాదేవీల విషయంలో నమోదైన ఫిర్యాదుతో విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దాసరి కిరణ్‌ను విజయవాడకు తరలించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉంటు–న్న దాసరి కిరణ్ బంధువు గాజుల మహేశ్ ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఆయన వద్ద నుంచి కిరణ్ రూ.4.5కోట్లు– అప్పుగా తీసుకున్నారు. తిరిగి ఇవ్వాలని మహేశ్ అనేక సార్లు అడిగినా పట్టించుకోలేదు.

# విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ముసుగు తొలగలేదు

## పోరాటాలతో ప్లాంట్‌నుకాపాడుకోవాల్సిందే

## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు

**విశాఖపట్టణం,ఆగస్ట్20(సమయజ్యోతి):**

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రజానీకం యావత్తు ముందుకు రావాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ యు.రామస్వామి విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్రైవేటీ-రణను ఆపలేదని గత ప్రభుత్వాన్ని ప్రజలు ఘోరంగా ఓడించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్రైవేటీ-కరణ కానివ్వమని గట్టిగా హామీ ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నేడు పూర్తిగా కేంద్ర బిజెపి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ-కరణను సమర్థిస్తున్నదని మండిపడ్డారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 34 విభాగాలుగా చేసి ఆపరేషన్, మెయిం-టె-నెన్స్ మొత్తం పనులను కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆగష్టు 16న ఆశక్తి గలవారు సెప్టెంబరు 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని బిడ్‌లు ప్రకటించారని తెలిపారు. దీని వలన పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లతో సహా మొత్తం పనులన్నీ కొత్త కాంట్రాక్టర్లకు అప్పగిస్తారని తెలిపారు. స్థానికులుగా ఉన్నవాందరూ పూర్తిగా పనులు కోల్పోతారని, గాజువాక ప్రాంతం ఎడారిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ సాయంతో కేంద్ర ప్రభుత్వం 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్షంగా తొలగించారు. రెండు దఫాలు వి.ఆర్.ఎస్ పేరుతో అత్యంత నైపుణ్యం కలిగిన ఆఫీసర్లు, కార్మికులను బయటకు గెంటివేస్తున్నారని ఆగ్రహించారు. గత ప్రభుత్వ కాలంలో కొత్తవారిని తీసుకోవాలని పోరాడామని, గత ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపలేక పోయిందని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం వున్న కార్మికులనే వేలాది మందిని తొలగించి ప్రైవేట్‌వారికి అప్పగించడానికి పూనుకుంటు-న్నదని పేర్కొన్నారు. కార్మికులపై పూర్తిగా నిర్బంధం ప్రయోగించడానికి యాజమాన్యానికి అవకాశం కల్పించిందని, అక్రమ కేసులు నివెల్ల డించారు. విశాఖ స్టీల్‌లో తల తిప్పకుండా ఉండే విధంగా ఎమర్జన్సీని సాగిస్తు 1న్నదని, నిరాహారదీక్షా శిభిరాన్ని కూల్చివేసారని, నిరాహార దీక్షలకు అనుమతిం చడం లేదని మండిపడ్డారు. కార్మికులను భయపెట్టి ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్ని స్తున్న దన్నారు.




ఇప్పటివరకు బిజెపి చేసిన తప్పుడు వాదనలను టిడిపి నాయకులు భుజానవేసుకొని అదే వాదనలు చేస్తున్నారని తెలిపారు.వాస్తవాలు కప్పిపుచ్చి బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇప్పుడున్న 300 మంది స్థానిక కాంట్రాక్టర్లను తొలగించి బయట వారిని రప్పించి ఆర్సీలార్ మిట్టల్‌కు అప్పగించడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. పల్లా శ్రీనివాస్ పదే పదే విశాఖ స్టీల్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్లపై తీవ్రంగా విరుచుకుపడ్డారని, 2వేల మంది పనిచేయని ట్రేడ్ యూనియన్ నాయకులున్నారని ఆరోపించారని మండిపడ్డారు. పనిచేయని కార్మికులు ఎవరున్నారో చూపించాలని సవాల్ చేశారు. కొంతమంది టియు నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాలు అమ్ముకున్నారని పదే పదే ప్రకటిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, ఎసిబి అన్ని సంస్థలతో వెంటనే విచారణ జరిపించాలని సవాలు విసిరారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్లు, కార్మికులు శ్రమతోనే స్టీల్ ఉత్పత్తి అవుతున్నదని, ప్రతి సంవత్సరం 50లక్షల టన్నులు ప్రాణాలను ఫణంగా పెట్టి కార్మికులు ఉత్పత్తి చేస్తున్నారని వెల్లడించారు. ఉత్పత్తి చేసే వారిపై హేళన చేయడం, కఠినంగా ఉంటామని హెచ్చరికలు చేయడానికి వీరికి ఏమి అధికారం ఉందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పటికీ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు, ఆఫీసర్లు కలిసి పోరాటాలు చేస్తున్నామని, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి ఆధ్వర్యంలో ఈ పోరాటం సాగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ను ప్రవేట్ చేయాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు సమకూర్చడం లేదని వెల్లడించారు. విశాఖ స్టీల్ 30 సంవత్సరాల నుండి ఉత్పత్తి చేస్తున్నా సొంతగనులు ఇవ్వకుండా ఆర్సీలార్ మిట్టల్‌కు సొంతగనులు ఇవ్వాలని టిడిపి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహించారు. టాటా, జిందాల్ స్టీల్‌ఎ÷-లాంట్‌లు కూడా చేసిన ఒప్పందాలు విఫలమయ్యాయని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆర్సీలార్ మిట్టల్‌ను రంగంలోకి దించుతున్నారని ఆగ్రహించారు.

# సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

### -జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు-రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్

### -రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంల సిఎం చంద్రబాబు






**అమరావతి,ఆగస్ట్20(సమయజ్యోతి):**

రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ..'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నో వేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలి పారు. ప్రతి కుటుంబం నుంచి ఎంట ప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ- ఉద్యోగి ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగా విద్యా వ్యవస్థ పునాదులు బలోపేతం చేసి విద్యార్థి దశ నుంచే ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పనిచేస్తున్నట్లు చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఏపీ ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వ్యాపారం అంటే లాభాలు మాత్రమే కాదని.., విలువలు, మానవత్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని



కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకిత మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్, నైపుణ్య అభివృద్ధి, ఉపాధిని ప్రోత్సహించాలనే టార్గెట్ తో రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సిలికాన్ వ్యాలీ తరహా ఎకోసిస్టమ్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాష్ట్ర సర్కార్ పూర్తి సహకారంతో తొలి హబ్‌ను ఏర్పాటు-చేసినట్లు- ఆ సంస్థ వెల్ల డించింది. దీని ద్వారా స్థానిక పెట్టుబడి దారులకు ప్రత్యేక గుర్తింపుతో పాటు యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే, యువతను ఉద్యోగాల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా చేస్తామని రతన్‌టాటా సంస్థ వెల్లడించింది. వనరుల కల్పన, నెట్‌వర్క్ ఛాన్స్, ప్రోగ్రాం రూపకల్పనకు ఈ ఇన్నోవేషన్ హబ్స్ ఉపయోగపడతాయని పేర్కొంది.

# ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

**విజయవాడ,ఆగస్ట్20(సమయజ్యోతి):**

కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 4.92 లక్షల క్యూసెక్కులుగా ఉంది. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడుగులు ఉండగా, ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఎ÷-లో, ఔట్ ఎ÷-లో 7.38లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం హెచ్చరించింది. సహాయక కార్యకలాపాలకు రూ.16 కోట్లు- మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకు ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కృష్ణా, గోదావరి నదిపరీవాహక లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలకు పురస్కారాలు

## ఉద్యోగులకు పురస్కారాలు అందచేసిన సంచాలకులు



**విజయవాడ,ఆగష్టు20(సమయజ్యోతి):**

స్వాతంత్ర్య దినోత్సవం - 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖలో వివిధ విభాగాలలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులకు మరియు సిబ్బందికి బుధవారం పశుసంవర్ధక శాఖ సంచాలకులు, డా.టి. దామోదర నాయుడు అవార్డ్స్ అందచేశారు. ఈ కార్య క్రమములో సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారు, అదనపు సంచా లకులు, ఆరోగ్య విభాగం, అదనపు సంచాలకులు, ప్రణాళిక విభాగం, సంచాలకులవారి కార్యాలయ ఉన్నతాధికారులు మరియు సిబ్బంది, పురస్కార గ్రహీతలు, పశు సంవర్ధక శాఖ ఉద్యోగుల సంఘ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలోని పశుపోషకులందరుకు స్వాతంత్ర్య ఫలాలు అందాలని, వారు ఆర్థిక అభివృద్ధి సాదించి, మన శాఖ ద్వారా మన రాష్ట్రము మరింత ఆర్థిక అభివృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశుపోషకుల ఉన్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మారుమూల ప్రాంతాలలో ఉన్న పశుపోషకులకుసైతం అందే విధంగా చూడాలని కోరారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వారి ఆశయాలు, ఆకాంక్షలు మరియు స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలకు అనుగుణంగా కార్యోన్ముఖులు కావాలని సిబ్బందికి దిశ నిర్దేశర గావించారు. ముఖ్యంగా పశూత్పత్తులైన పాలు, గ్రుడ్లు మరియు మాంస ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో ఉండేలా చూడాలని ఆకాక్షించారు. విశిష్ట సేవలను అందించిన అధికారులకు మరియు సిబ్బందికి ప్రోత్సాహకంగా ఈ పురస్కారాలను అందించడం జరిగినదని తెలియజేసారు. కార్యక్రమంలో గౌరవ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ వారు వివిధ హోదాలలో ఉన్న 67 పశుసంవర్ధక శాఖ సిబ్బందిని జ్ఞాపిక మరియు దుశ్శాలువాతో సత్కరించారు. ఇందులో సంయుక్త సంచాలకులు - 1, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు - 3, ఉప సంచాలకులు - 5, సహాయ సంచాలకులు - 7, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు - 8, గణాంక సిబ్బంది -1 కార్యాలయ సిబ్బంది-8, పారా సిబ్బంది - 12 పశుసంవర్ధక సహాయకులు - 4, వ్యాధి నిర్ధారణా ల్యాబ్ సిబ్బంది - 4, గోపాలమిత్రాలు - 3 మరియు ఇతరములు - 11 మంది పురస్కారాలు అందు కున్నారు.

# పటిష్టంగా నూతన క్రిమనల్ చట్టాల అమలు

## ఎపి దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా చర్యలు

### సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్

**అమరావతి,ఆగష్టు20(సమయజ్యోతి):**

నూతన క్రమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు. మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్(ఒఈ),క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (ఈసఈ),మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి. ఈనూతన క్రమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్ళకు,ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్‌ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం వంతం చేయాలని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు. వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు,జైళ్ళు, ఫోరన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాల,బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే -ట్రైనింగ్ అండ్ కెపాసిటీ- బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇ-ఎఫ్ఐఆర్,మానిటంరింగ్ ఆఫ్ ఆర్గనైజ్డ్ -కై-మ్,వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీకరణ,తగిన సిబ్బంది ఏర్పాటు-,సిటిజన్ సెంట్రిక్ ప్రోవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇ-మెయిల్ సేవలను సిసిటిఎన్‌స్తో ఇంటిగ్రేషన్,ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఎపి పోలీసులు చేపట్టిన ఎపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,శక్తి యాప్ వంటి వినూతన్న చర్యలను గోవింద్ మోహన్ ప్రశంసించారు. అంతకు ముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ కలక్టరేట్లు- సహా డివిజన్,మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ఇప్పటికే అందుబాటులో ఉందని చెప్పారు.డిజిపి హరీశ్ కుమార్ గుప్త మాట్లాడుతూ సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రాంతాల్లో నూరు శాతం ఆడియో,వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- చెప్పారు.అదే విధంగా అన్ని ఎఫ్ఐఆర్లను ఇ-సాక్షయంలో నమోదుకు చర్యలు తీసుకుంటు-న్నట్టు- తెలిపారు.



# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

## సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం

: టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు. రిషభ్ పంత్ గాయం కారణంగా టోర్నీకి అందుబాటు-లో లేకపోవడం సంజుకు కలిసొచ్చింది. కానీ, పొట్టికప్‌లో మాత్రం కచ్చితంగా అతడి నుంచి తీవ్ర పోటీ- తప్పదు. పంత్ దూకుడు మనందరికీ తెలిసిందే. ఇప్పటివరకు పొట్టి ఫార్మాట్‌లో పెద్దగా రాణించకపోయినప్పటికీ.. టీ-20 ప్రపంచకప్‌లో మాత్రం తొలుత ప్రాధాన్యం ఇచ్చేది పంత్‌కే. ఎడమ చేతివాటంతోపాటు- గత పొట్టికప్‌లో వన్‌డౌన్‌లో కొన్ని విలువైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇప్పుడు ఆసియాకప్‌లో గిల్ వన్‌డౌన్‌లో ఆడినా.. 2026 టీ-20 కప్‌లో మాత్రం ఓపెనర్‌గానే బరిలోకి దిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అప్పుడు పంత్ మళ్లీ తన వన్‌డౌన్‌కే వస్తాడు. అయితే, ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ సంజుకు మరొక అవకాశం లేకపోలేదు. టీ-20ల్లో అద్భుతమైన రికార్డు ఉన్న సంజుశాంసన్ కొన్నాళ్లపాటు- ఫామ్ లేక ఇబ్బందిపడ్డాడు.



# ఆసియా కప్ ఎంపిక

## శ్రేయస్కు చోటు దక్క పోవడం అన్యాయం

### మాజీ క్రికెటర్ రాబిన్



## యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం

### టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్

యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ-20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు-ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు- కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ-20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ-20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ-మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు-లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు టీ-మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ-మ్ఇండియా తరఫున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ-20 జట్టు-కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.

ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశాడు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు.

# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

## కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది

## క్రికెటర్ సునీల్ గవాస్కర్



ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ - పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లూ వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి - ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ-20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.



# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

## బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్



నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీకి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది

చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీకి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కం ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

## అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

# సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

## పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది

**సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.**

# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు

భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు – 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷-లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది. ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు.

# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు. థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని



సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685